## క్లుప్తంగా

### వెంకన్న ఆలయంలో భక్తుల రద్దీ


ప్రత్యేకాలంకరణలో వేములదీవి వెంకన్న

నరసాపురం రూరల్: మండలంలోని వేములదీవి గ్రామం కాపులకొడపలో ఉన్న వేంకటేశ్వర స్వామి ఆలయానికి శనివారం భక్తులు పోటెత్తారు. పెద్ద ఎత్తున భక్తులు తరలివచ్చి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామి వారిని ప్రత్యేకంగా అలంకరించారు. పూజల అనంతరం ఆలయ ఆవరణలో నిర్వహించిన అన్నదాన శిబిరంలో వెయ్యిమందికి పైగా అన్నప్రసాదాన్ని స్వీకరించారు.

### ఆలయాభివృద్ధికి విరాళం


మండాలమ్మ ఆలయాభివృద్ధికి విరాళం అందిస్తున్న దాత

పెనుగొండ: వడలి గ్రామ దేవత మండాలమ్మ ఆలయాభివృద్ధికి గ్రామానికి చెందిన గంగాకృష్ణ(బ్రహ్మన్న) లీలావతి దంపతుల కుమారుడు బాపిరాజులక్ష్మీ దంపతులు రూ.50,116 విరాళంగా అందించినట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. శనివారం ఉదయం ఆలయంలో జరిగిన కార్యక్రమంలో వరుణ్ సాయి, గంగా భానుతేజ్‌లో సాఫ్ట్‌వేర్ కంపెనీలో ఉద్యోగ బాధ్యతలు నిర్వహిస్తూ మొదటి జీతాన్ని అందించినట్లు వివరించారు. భోజనశాల, వసతి గదుల నిర్మాణాలకు దాతలు సహకారాన్ని తీసుకుని ముందుకు సాగుతున్నట్లు వివరించారు.

### నిత్యాన్నదాన ట్రస్టుకు రూ.10,116 విరాళం


నిత్యాన్నట్రస్టుకు రూ.10,116 విరాళం అందజేస్తున్న దృశ్యం

పాలకొల్లు అర్బన్: పంచారామ క్షేత్రం శ్రీ క్షీరా రామలింగేశ్వరస్వామి ఆలయ నిత్యాన్నదాన ట్రస్టుకు కాకినాడకు చెందిన శ్రీపాద వెంకటసత్యనారాయణ దంపతులు రూ.10,116లు విరాళంగా అందజేశారు. శనివారం స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆలయ ట్రస్టుబోర్డు చైర్మన్ కోరాడ శ్రీనివాసరావు, ఈఓ యాళ్ల సూర్యనారాయణలకు చెక్కు అందజేశారు. శ్రీపాద సత్యనారాయణ దంపతులు స్వామివారి శేషవస్త్రాలతో సత్కరించి ప్రసాదాలు, స్వామివారి చిత్రపటం అందజేశారు.

### పేకాడుతున్న ఐదుగురిపై కేసు నమోదు

పెనుమంట్ర: మండలంలోని నత్తారామేశ్వరం శివారు పంపనవారిపాలెంలో శనివారం పేకాట శిబిరంపై పెనుమంట్ర పోలీసులు దాడి చేశారు. ఈ దాడిలో పేకాడుతున్న ఐదుగురుపై కేసు నమోదు చేసినట్లు పెనుమంట్ర ఏఎస్సై వెంకటేశ్వరరావు తెలిపారు. వీరి వద్ద నుంచి రూ.4770 నగదు, 5 సెల్‌ఫోన్లు, రెండు మోటార్ సైకిళ్ల స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు.

### పేకాడుతున్న ఆరుగురి అరెస్ట్

సాక్షి, భీమవరం: భీమవరం టుటౌన్ పోలీసుస్టేషన్ పరిధిలోని రాయలంతోటలో పేకాట శిబిరంపై దాడిచేసి ఆరుగురిని అరెస్టు చేసినట్లు టుటౌన్ ఎస్సై ఫణిమోహన్ చెప్పారు. శనివారం రాయలం తోటలో పేకాడుతున్నట్లు సీఐ జి శ్రీనివాస్‌కు సమాచారం రావడంతో దాడిచేయగా ఆరుగుర్ని అరెస్టు చేసి వారి నుంచి రూ. 5 వేలు నగదు స్వాధీనం చేసుకున్నట్లు ఫణిమోహన్ చెప్పారు.

### ఆక్వా రైతుల్ని ఆదుకోవాలి

ఆకివీడు: ఆక్వా రంగం ఆర్థిక ఒడిదుడుకుల్లో ఉందని సీపీఎం జిల్లా కార్యదర్శి బి.బలరామ్ అన్నారు. స్థానిక పార్టీ కార్యాలయంలో కె.తవిటినాయుడు అధ్యక్షతన జరిగిన కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఇటీవల కాలంలో మేత ధరలు పెరిగిపోయాయని, విద్యుత్ ధరల పెంపు, మరోపక్క రొయ్యల ధరలు పడిపోవడంతో రైతులు కుదేలవుతున్నారన్నారు. సతమతమవుతోన్న ఆక్వా రంగాన్ని గాడిలో పెట్టేందుకు ప్రభుత్వం జోక్యం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు జేఎన్వీ. గోపాలన్, పెంకి అప్పారావు, డోకల రవితేజ, బి.రాంబాబు, సందక సూరిబాబు పాల్గొన్నారు.

### ఏఎస్పీ పెద్దిరాజుకు సత్కారం

పాలకోడేరు: మండలంలోని బంటుమిల్లి గ్రామానికి చెందిన సీబీఐ ఏఎస్పీ బండి పెద్దిరాజును స్థానిక ఆర్యవైశ్య కల్యాణ మండపంలో శనివారం శృంగవృక్షం గ్రామ ఆర్యవైశ్య సంఘం అత్యం సూర్య ప్రకాష్‌రావు అధ్యక్షతన ఘనంగా సత్కరించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న బహుజన కులాల నాయకులు చింతపల్లి గురుప్రసాద్ మాట్లాడుతూ కానిస్టేబుల్ స్థాయి నుంచి అడిషనల్ ఎస్పీ స్థాయికి ఎదిగిన పెద్దిరాజును నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలన్నారు. గులిపల్లి సత్యనారాయణ, సోము రామకృష్ణ, పొన్నమండ బాలకృష్ణ పాల్గొన్నారు.

# ప్రజల ఆరోగ్యం ప్రభుత్వ బాధ్యత

**చీఫ్ విప్ ముదునూరి ప్రసాదరాజు**


మొగల్తూరు: పేరుపాలెం నార్త్ గ్రామంలో మాట్లాడుతున్న రాష్ట్ర ప్రభుత్వ చీఫ్‌విప్ ముదునూరి ప్రసాదరాజు


పెనుగొండ: ములపర్రులో జగనన్న ఆరోగ్య సురక్షలో కంటి వైద్య పరీక్షలను పరిశీలిస్తున్న మాజీ మంత్రి శ్రీరంగనాథరాజు


యలమంచిలి: ఏనుగువానిలంకలో డాక్టర్‌తో మాట్లాడుతున్న గుడాల శ్రీహరి గోపాలరావు (గోపి)

మొగల్తూరు: రాష్ట్ర ప్రజల ఆరోగ్యమే ప్రభుత్వం బాధ్యతగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్, స్థానిక ఎమ్మెల్యే ముదునూరి ప్రసాదరాజు అన్నారు. మొగల్తూరు మండలంలోని పేరుపాలెం నార్త్ గ్రామ సచివాలయం వద్ద శనివారం జరిగిన జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాన్ని ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలోని అర్హులైన ప్రజలందరికీ వైద్యాన్ని ఉచితంగా అందించేందుకు ఏర్పాటు చేసిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యుడు తిరుమాని బాపూజీ, వైస్ ఎంపీపీ కవురు సీతామహాలక్ష్మి, కర్రి ఏసుబాబు, కైల సుబ్బారావు, దొంగ సత్యనారాయణ, ఆముదాల సుబ్రహ్మణ్యం, కందులపాటి రాజేశ్వరరావు, నేదుకూరి శ్రీను, పోతుల రమేష్, పాలా రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

**పేదలకు అందుబాటులో నాణ్యమైన వైద్యం**

పెనుగొండ: పేదలకు నాణ్యమైన వైద్యాన్ని అందుబాటులోకి తీసుకువచ్చి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పేదల పక్షపాతిగా నిలిచారని మాజీ మంత్రి, వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షుడు చెరుకువాడ శ్రీరంగనాథరాజు అన్నారు. శనివారం ఆచంట మండలం కొడమంచిలిలో నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్షలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా రంగనాథరాజు మాట్లాడుతూ ఏ నాయకుడూ చేయని విధంగా ప్రజల ఆరోగ్యం కోసం పరితపించిన ఏకైక ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి అన్నారు. కార్యక్రమంలో ఏఎంసీ మాజీ చైర్మన్ సుంకర ఇందిరా సీతారామ్, మండల సర్పంచ్ చాంబర్ అధ్యక్షుడు సుంకర సీతారామ్, రైతు సంఘ అధ్యక్షుడు మన్నే సుబ్బారావు, కందరవల్లి సర్పంచ్ బోడపాటి బుల్లియ్య, గ్రామ కమిటీ అధ్యక్షుడు సాక సురేష్ పాల్గొన్నారు. అలాగే ములపర్రు నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరం వద్ద ఏర్పాటు చేసిన పౌష్టికాహార స్టాల్స్‌ను మాజీ మంత్రి చెరుకువాడ శ్రీరంగనాథరాజు పరిశీలించారు. కార్యక్రమంలో రాష్ట్ర ఉమెన్ కో ఆపరేటివ్ ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ బొక్కా అరుణ, సర్పంచ్ మద్రే రాజేశ్వరి ప్రసాద్, సొసైటీ అధ్యక్షురాలు యాండ్ర మంగా దేవి శ్రీనివాస్ పాల్గొన్నారు.

**పోడూరులో..**

పోడూరు: జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని పేద ప్రజలంతా సద్వినియోగం చేసుకోవాలని రాష్ట్ర మాజీ మంత్రి, స్థానిక ఎమ్మెల్యే చెరుకువాడ శ్రీరంగనాథరాజు పిలుపునిచ్చారు. కవిటం గ్రామంలో శనివారం నిర్వహించిన ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాన్ని ఆయన పరిశీలించారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యుడు గుంటూరి పెద్దిరాజు, ఎంపీపీ సబ్బితి సుమంగళి సాగర్, సర్పంచ్ చుట్టుగుల్ల పూర్ణిమ, ఎంపీటీసీ సభ్యుడు కుక్కల సూర్యనారాయణ, సొసైటీ చైర్మన్ కర్రి శ్రీనివాస రెడ్డి, ఏపీ సీడ్స్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ పోతుమూడి రామచంద్రరావు పాల్గొన్నారు.

**పెనుమంట్రలో**

పెనుమంట్ర: రాష్ట్రంలో పేదలందరికి పూర్తి స్థాయిలో వైద్య సదుపాయాలు అందుబాటులోకి తీసుకురావాలనే లక్ష్యంతో జగనన్న ప్రభుత్వం పనిచేస్తుందని మాజీ మంత్రి, ఎమ్మెల్యే చెరుకువాడ శ్రీరంగనాథరాజు అన్నారు. పెనుమంట్ర మండలం జుత్తిగలో శనివారం నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్షా శిబిరాన్ని సందర్శించి అక్కడ వైద్య సిబ్బందికి, అధికారులకు పలు సూచనలు చేశారు. సర్పంచ్ తమనంపూడి వీర్రెడ్డి అధ్యక్షతన నిర్వహించిన ఈ వైద్య శిబిరాన్ని ఏఎంసీ చైర్‌పర్సన్ వి.వెంకటరమణ ప్రారంభించగా ఎంపీపీ కేవీ నారాయణరెడ్డి, జెడ్పీటీసీ సభ్యురాలు కర్రి గౌరీ సుభాషిణి, ఎంపీటీసీ సభ్యురాలు మాండ్రు శాంత కుమారి, మండల వ్యవసాయ సలహా మండలి చైర్మన్ కొవ్వూరి చిన్నారెడ్డి, ఏఎంసీ మాజీ వైస్‌చైర్మన్ గుడిమెట్ల మురళీరెడ్డి పాల్గొన్నారు.

**ఆరోగ్యవంతమైన జీవనమే జగనన్న ఆరోగ్య సురక్ష లక్ష్యం**

పాలకొల్లు అర్బన్: ప్రతీ ఒక్కరూ ఆరోగ్యంతో జీవించాలనే లక్ష్యంతో జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాలను ఏర్పాటు చేస్తున్నట్లు వైఎస్సార్ సీపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ గుడాల శ్రీహరి గోపాలరావు (గోపి) చెప్పారు. పాలకొల్లు మండలం దగ్గులూరు ప్రాథమిక పాఠశాల ఆవరణలో శనివారం జగనన్న ఆరోగ్య సురక్షా ప్రత్యేక వైద్య శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా శిబిరంలో రోగులకు అందుతున్న వైద్య సేవలను అడిగి తెలుసుకున్నారు. మెడికల్ ఆఫీసర్లు డా. అద్దాల ప్రతాప్‌కుమార్, డా. సుధీర్, డా.గంగా భవాని, డా.సత్యసౌజన్యలు 452 మంది రోగులను పరీక్షించారు. 123 మందికి కంటి పరీక్షలు నిర్వహించి 74 కళ్ల జోళ్లు అందించడానికి చర్యలు తీసుకున్నారు. 9 మందికి కంటి శస్త్ర చికిత్సలకు, 6 గురుని ఆరోగ్యశ్రీ శస్త్ర చికిత్సలకు పంపించారు. సర్పంచ్ విశ్వనాథం కనకభద్రం అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో టీటీడీ బోర్డు మెంబర్ మేకా శేషుబాబు, జెడ్పీటీసీ సభ్యుడు నడపన గోవిందరాజుల నాయుడు, ఉప సర్పంచ్ విశ్వనాథం పేరయ్య, వైస్ ఎంపీపీ యన్నాబత్తుల నాగేశ్వరరావు, పార్టీ మండల కన్వీనర్ ఎం.మైఖేల్‌రాజు, గవర కార్పొరేషన్ డైరెక్టర్ బొడ్డేటి సూర్యనారాయణ, ఎంపీటీసీ సభ్యుడు శాగా సత్యనారాయణ పాల్గొన్నారు.

**ఏనుగువానిలంకలో..**

యలమంచిలి: ఆరోగ్యాంధ్రప్రదేశ్ నిర్మాణమే జగనన్న లక్ష్యమని వైఎస్సార్ సీపీ పాలకొల్లు నియోజకవర్గ ఇన్‌చార్జి గుడాల శ్రీహరి గోపాలరావు (గోపి) అన్నారు. ఏనుగువానిలంక గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రాంగణంలో శనివారం నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. శిబిరంలో డాక్టర్ వర్ధనపు సుభాష్‌చంద్ర స్వరూప్, డాక్టర్ యు.రవి కుమార్, డాక్టర్ సత్యేంద్రకుమార్, డాక్టర్ చంద్రరేఖ, డాక్టర్ సతీష్‌లు రోగులను పరీక్షించి అవసరమైన వారికి ఉచితంగా మందులు అందజేశారు. కార్యక్రమంలో ఎంపీపీ రావూరి వెంకటరమణ బుజ్జి, పార్టీ మండల కన్వీనర్ పొత్తూరి బుచ్చిరాజు, నాయకులు వినుకొండ రవికుమార్, మేళం రామాంజనేయులు, ఎంపీటీసీ సభ్యురాలు ఇనుకొండ ధనలక్ష్మి, గ్రామ కమిటీ అధ్యక్షుడు ఉల్లంపర్తి జాన్, గ్రామ సచివాలయ కన్వీనర్ మల్లుల ఏడుకొండలు పాల్గొన్నారు.

### నరసాపురంలో..


నరసాపురం రూరల్: దర్బరేవులో డాక్టర్లతో మాట్లాడుతున్న డిప్యూటీ డీఎంఅండ్ హెచ్‌వో ప్రసాద్

నరసాపురం రూరల్: ప్రతి పేదవాడికి మెరుగైన వైద్యం అందించడమే ప్రభుత్వ ముఖ్య ఉద్దేశమని ప్రభుత్వ చీఫ్‌విప్ ముదునూరి ప్రసాదరాజు అన్నారు. మండలంలోని దర్బరేవు గ్రామ సచివాలయం వద్ద శనివారం నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన స్త్రీ శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన న్యూట్రిషన్ స్టాళ్లను ప్రసాదరాజు పరిశీలించారు. అనంతరం గ్రామంలో రూ.24 లక్షల జీజీఎం నిధులతో నిర్మించిన సీసీ రోడ్డును సర్పంచ్ పెన్మెత్స విజయలక్ష్మితో కలిసి చీఫ్‌విప్ ముదునూరి ప్రసాదరాజు ప్రారంభించారు. కార్యక్రమంలో మార్కెట్ యార్డు చైర్మన్ గుబ్బల రాధాకృష్ణ, జెడ్పీటీసీ సభ్యుడు బొక్కా రాధాకృష్ణ, దొంగ మురళీకృష్ణ, సర్పంచ్‌లు విజయలక్ష్మి, చినిమిల్లి నాగమల్లేశ్వరరావు, తిరుమాని వెంకటత్రాజు, నాయకులు కలిదిండి వెంకట నరసిహరాజు (బాబులురాజు), పెన్మెత్స సుబ్బరాజు, కడలి రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

# రోగి వైద్యానికి ఆర్థిక సహాయం


నాగేశ్వరరావుకు ఆర్థిక సహాయం అందిస్తున్న గుడాల శ్రీహరి గోపాలరావు (గోపి)

పాలకొల్లు అర్బన్: యలమంచిలి మండలం దొడ్డిపట్ల గ్రామానికి చెందిన నిరుపేద మత్స్యకారుడు కొప్పాడి నాగేశ్వరరావు వైద్య ఖర్చుల నిమిత్తం రూ.40 వేలు వైఎస్సార్ సీపీ కార్యాలయంలో శనివారం నియోజకవర్గ ఇన్‌చార్జ్ గుడాల శ్రీహరి గోపాలరావు (గోపి) అందజేశారు. నాగేశ్వరరావు 20 ఏళ్ల క్రితం సైకిల్ మీద నుంచి పడిపోయి కుడి దవడ ఎముక ఇరిగిపోయింది. ఇటీవల అతని రాజమండ్రి జీఎస్ఎల్ ఆసుపత్రిలో సంప్రదించగా రూ.1.20 లక్షలు ఖర్చు అవుతుందని వైద్యులు చెప్పారు. దీంతో రోగి నాగేశ్వరరావు గుడాల గోపిని సంప్రదించారు. దీంతో ఆయన స్పందించి రూ.40వేలకు శస్త్ర చికిత్స జరిగేలా రాజమండ్రి జీఎస్ఎల్ ఆసుపత్రి వైద్యులను ఒప్పించారు. ఈ సహాయాన్ని వైఎస్సార్ సీపీ నాయకులు గాదిరాజు ఈశ్వరరాజు (గణపవరం) రూ.10వేలు, కర్రా జయసరిత రూ.10 వేలు, పితాని సత్యనారాయణ (చిన్నా) రూ.5వే లు, జమ్ము బేబీ మృత్యుంజయ రావు రూ.5 వేలు, అలాగే గుడాల గోపి రూ.10వేలు ఆర్థిక సహాయం చేశారు. రోగి కుటుంబాని అన్ని విధాలా ఆదుకుంటానని హామీ ఇచ్చారు.

# అగ్నిప్రమాదంలో రెండు తాటాకిళ్లు దగ్ధం


మట్టవానిచెరువులో అగ్నికి ఆహుతవుతున్న తాటాకిళ్లు

యలమంచిలి: మండలంలోని బూరుగుపల్లి పంచాయతీ మట్టవానిచెరువులో శనివారం మధ్యాహ్నం జరిగిన అగ్నిప్రమాదంలో రెండు తాటాకిళ్లు దగ్ధమయ్యాయి. ఈ ప్రమాదంలో ముందుగా యాతం రాంబాబు ఇంటిలో కరెంట్ షార్ట్‌సర్క్యూట్ వల్ల ప్రమాదం సంభవించింది. మంటల ఎగసి పక్కనే ఉన్న రాంబాబు సోదరుడు యాతం నరసింహారావు ఇల్లు కూడా దగ్ధమైంది. సమాచారం అందిన వెంటనే పాలకొల్లు అగ్నిమాపక అధికారి వైవీ జానకీ రామ్ ఆధ్వర్యంలో సిబ్బంది వచ్చి మంటలను అదుపు చేశారు. ప్రమాదం వల్ల ఇంట్లో ఉన్న గృహోపకరణాలన్నీ దగ్ధమయ్యాయి. సుమారు రూ.లక్ష ఆస్తి నష్టం సంభవించినట్లు అధికారులు అంచనా వేశారు. బాధితులను స్థానిక ఎంపీటీసీ సభ్యులు కడలి వెంకట సుబ్బలక్ష్మీ ఏడుకొండలు, వైఎస్సార్ సీపీ గ్రామ కమిటీ అధ్యక్షుడు పెంటపాటి నూకరాజు పరామర్శించి ప్రమాదం జరిగిన తీరును అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం తరఫున ఇంటి స్థలం ఇప్పించడంతోపాటు సహాయం అందిస్తామని బాధితులకు ధైర్యం చెప్పారు.

# రైతులు ఈ-క్రాప్ తప్పనిసరిగా నమోదు చేయించాలి


అలమూరులో రైతు భరోసా కేంద్రంలో రైతులతో మాట్లాడుతున్న జెడ్.వెంకటేశ్వరరావు

పెనుమంట్ర: రైతులంతా పంట నమోదును తప్పనిసరిగా చేయించాలని జిల్లా వ్యవసాయాధికారి జెడ్.వెంకటేశ్వరరావు రైతులను కోరారు. శనివారం ఆయన మండలంలోని ఆలమూరు, భట్లమగుటూరు రైతు భరోసా కేంద్రాలను సందర్శించి అక్కడ ఉన్న వ్యవసాయ శాఖ సిబ్బందితోపాటు రైతులకు పంట నమోదుపై పలు సూచనలు చేశారు. రైతులు ఈ-కేవైసీ చేయించుకునే ప్రక్రియ ముగియనుందని సిబ్బందికి సహకరించాలని కోరుతూ సోషల్ ఆడిట్‌లో భాగంగా పంట నమోదు చేయించుకున్న రైతుల జాబితాను ఆయా గ్రామ రైతు భరోసా కేంద్రాల వద్ద నోటీస్ బోర్డులో పొందుపరుస్తామన్నారు. వాటిలో ఏమైనా అభ్యంతరాలు, పొరపాట్లు ఉంటే గ్రీవెన్స్ ద్వారా సరిచేసుకునే అవకాశం ఉందన్నారు. తప్పులు సవరించిన తరువాత మరో జాబితాను విడుదల చేస్తామన్నారు. ఆయన వెంట మండల వ్యవసాయాధికారిణి ఎ జ్యోష్యుల, ఏఈవో సత్యనారాయణ తదితరులు ఉన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయం

**ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్**


సీసీ రోడ్డును ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్

భీమవరం అర్బన్: ప్రజా సమస్యలు పరిష్కారమే ధ్యేయంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పనిచేస్తున్నారని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ అన్నారు. భీమవరం మండలంలోని ఎల్‌వీఎన్ పురంలో గడప గడపకు మన ప్రభుత్వం నిధులు రూ. 20 లక్షలతో నిర్మించి 5 ఇంటర్నల్ సీసీ రోడ్లను శనివారం ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గడప గడపకు మన ప్రభుత్వం ద్వారా ఇంటింటికి తిరిగి ప్రజా సమస్యలను తెలుసుకోవడంతో పాటు క్షేత్ర స్థాయిలో పరిష్కారమయ్యే సమస్యలను అక్కడిక్కడే పరిష్కరించడం జరిగిందన్నారు. అంతేకాకుండా ప్రజల కోరిక మేరకు సీసీ రోడ్లను, డ్రైన్లను నిర్మిస్తున్నామన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ పేరిచర్ల విజయ నరసింహరాజు, జెడ్పీటీసీ కాండ్రేగుల నరసింహారావు, ఏఎమ్‌సీ మాజీ ,చైర్మన్ తిరుమాని ఏడుకొండలు పాల్గొన్నారు.

# దేవతిలకుల కమ్యూనిటీ భవన నిర్మాణానికి కృషి


తూర్పుపాలెంలో మాజీమంత్రి శ్రీరంగనాథరాజుకు వినతి పత్రం సమర్పిస్తున్న కార్పొరేషన్ చైర్మన్ భవానీ ప్రియ

పెనుగొండ: పెనుగొండ దేవ తిలకుల సంక్షేమ సంఘ భవన నిర్మాణానికి స్థలం కేటాయించి, భవన నిర్మాణానికి కృషి చేస్తామని మాజీ మంత్రి, వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షుడు చెరుకువాడ శ్రీరంగనాథరాజు భరోసా ఇచ్చారు. ఏపీ గాండ్ర, తెలకుల కార్పొరేషన్ చైర్ పర్సన్ సంకిన భవాని ప్రియ ఆధ్వర్యంలో దేవతిలకుల సంక్షేమ సంఘ నాయకులు తూర్పుపాలెంలో మాజీ మంత్రి శ్రీరంగనాథరాజును కలిసి పెనుగొండలో 10 సెంట్లు భూమి కేటాయింపుతో పాటు, భవన నిర్మాణానికి నిధులు సమకూర్చాలని కోరారు. నూతన కార్పొరేషన్ ఏర్పాటు ద్వారా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఎంతో అండగా నిలుస్తున్నారని తెలిపారు. పెనుగొండ భవన నిర్మాణం పూర్తి చేయడానికి తనవంతు సహకారం అందిస్తానన్నారు. సంఘం తరఫున దేవ తిలకులు మాజీ మంత్రి శ్రీరంగనాథరాజుకు కృతజ్ఞతలు తెలిపి సత్కరించారు. కార్యక్రమంలో రాష్ట్ర సమాఖ్య ప్రధాన కార్యదర్శి కాశిన సత్యనారాయణ, పెనుగొండ సంఘ అధ్యక్షుడు కుకునూని సత్యనారాయణ పాల్గొన్నారు.

**పుణ్యవతి కుటుంబ సభ్యులకు పరామర్శ**

పెనుమంట్ర: మండలంలోని ఎస్.ఇల్లింద్రపర్రు గ్రామానికి చెందిన వైఎస్సార్ సీపీ గ్రామ కమిటీ అధ్యక్షుడు కొవ్వూరి సూర్యభాస్కరరెడ్డికి మాతృవియోగం కలిగింది. భాస్కరరెడ్డి మాతృమూర్తి పుణ్యవతి అకాల మృతి చెందారు. శనివారం మాజీ మంత్రి, ఎమ్మెల్యే శ్రీరంగనాథరాజు వారి స్వగృహానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించి సానుభూతి తెలిపారు. ఆయన వెంట ఎంపీపీ కర్రి వెంకటనారాయణరెడ్డి, గ్రామ సర్పంచ్ వనుము సూర్యనారాయణ, సొసైటీ అధ్యక్షుడు కర్రి శంకర శ్రీరామరెడ్డి ఉన్నారు.

# మహిళలు ఆత్మ విశ్వాసంతో జీవించాలి


కార్యక్రమంలో మాట్లాడుతున్న బ్యాంక్ ఆఫ్ బరోడా మేనేజర్ బ్రజేష

పాలకొల్లు అర్బన్: మహిళలు ఆత్మ విశ్వాసంతో జీవించాలని బ్యాంక్ ఆఫ్ బరోడా మేనేజర్ బ్రజేష్ చెప్పారు. పట్టణంలోని దాసరి నారాయణరావు మహిళా డిగ్రీ కళాశాలలో శనివారం జరిగిన నూతన విద్యార్థినుల పరిచయ కార్యక్రమంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ప్రతి రంగంలో స్త్రీలు తమ ప్రత్యేకతను చాటుకోవాలని కోరారు. ప్రిన్సిపాల్ డాక్టర్ శోభారాణి మాట్లాడుతూ కళాశాల ఉత్తమ గ్రేడ్ బి డబల్ ప్లస్ సాధించడంలో సహకరించిన ప్రతీ ఒక్కరికీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల అభివృద్ధి కమిటీ కార్యదర్శి గాదె జనార్ధన్ గుప్త, వైఎస్ ప్రిన్సిపాల్ రవిశంకర్, కొమ్ముల మురళీకృష్ణ, నాగమణి, బారిష్టర్, నారాయణ రావు, స్టుడెంట్ కమిటీ చైర్మన్ మహాలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

### దసరా విజయీభవ యాత్ర బ్రోచర్ ఆవిష్కరణ

భీమవరం (ప్రకాశంచౌక్): శ్రీ మావుళ్ళమ్మ అమ్మవారి దేవస్థానంలో శ్రీవిజ్ఞానవేదిక ఆధ్వర్యంలో దసరా విజయీభవ యాత్ర బ్రోచర్ ను ఆవిష్కరించారు. దేవస్థానం అర్చకులు కొడమంచిలి కొప్పయ్య శర్మ, నిర్వాహకులు చెరుకువాడ రంగసాయి మాట్లాడుతూ ఈ నెల 16 నుంచి 27 వరకు విజయీభవ శోభాయాత్ర సంప్రదాయబద్ధంగా నిర్వహిస్తామని కార్యక్రమంలో అరసవల్లి సుబ్రమణ్యం, నల్లం లోక నాదం, గ్రంధి చిన తాతారావు తదితరులు పాల్గొన్నారు.

### బంగారయ్యకు సత్కారం

ఆకివీడు: వృద్ధుల సంక్షేమం కోసం గత 13 ఏళ్లుగా విశిష్ట సేవలందిస్తున్న స్థానిక సర్ ఆర్థర్ కాటన్ వృద్ధుల సంక్షేమ సంఘం అధ్యక్షుడు బొబ్బిలి బంగారయ్యను శుక్రవారం ఉమ్మడి జిల్లా ఏలూరులో సత్కరించినట్లు ఆయన శనివారం స్థానిక విలేకర్లకు తెలిపారు. ప్రపంచ వృద్ధుల దినోత్సవం పురస్కరించుకుని సత్కారం, అవార్డును ప్రకటించారన్నారు. దాతల సహకారంతో 11 వేల మంది వృద్ధులకు దుప్పట్లు, చీరలు పంపిణీ చేయించానని, ఈ సందర్భంగా సత్కరించినట్లు ఆయన తెలిపారు.

# ఇళ్ల నిర్మాణాలను త్వరితగతిన పూర్తి చేయాలి

భీమవరం అర్బన్: జగనన్న కాలనీల్లో ఇళ్ల నిర్మాణాలను త్వరితగతిన నిర్మించుకోవాలని హౌసింగ్ శాఖ పీడీ డాక్టర్ ఆర్‌సి ఆనంద్ కుమార్ అన్నారు. భీమవరం మండలంలోని జొన్నలగరువు గ్రామంలో జగనన్న కాలనీల్లో ఇళ్ల నిర్మాణాలను హౌసింగ్ శాఖ పీడీ డాక్టర్ ఆర్‌సీ ఆనంద్‌కుమార్, ఆర్డీఓ దాసి రాజు శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా పీడీ డాక్టర్ ఆర్ సి ఆనంద్‌కుమార్ మాట్లాడుతూ ప్రభుత్వం లబ్ధిదారులకు రూ. 1లక్షా 80 వేలు బిల్లులు మంజూరు చేస్తుందన్నారు. అంతేకాకుండా కనీస మౌళిక వసతులైన విద్యుత్, రోడ్లు, డ్రెయినేజీలు, తాగునీరు సౌకర్యాలు ఏర్పాటు చేస్తుందన్నారు. ఆర్డీవో దాసి రాజు తహసీల్దార్ వై. రవికుమార్, హౌసింగ్ ఏఈ శశికుమార్ పాల్గొన్నారు.

### పౌష్టికాహారంతోనే ఆరోగ్యవంతమైన జీవనం

సాక్షి, భీమవరం: విద్యార్థులు మంచి పౌష్టికాహారాన్ని తీసుకుంటే ఆరోగ్యవంతంగా ఉంటారని గైనకాలజీ నిపుణురాలు డాక్టర్ డి.విజయ అన్నారు. భీమవరం ఎస్ఆర్‌కేఆర్ ఇంజినీరింగ్ కళాశాల ఉమెన్ ఎంపవర్మెంటల్ సెల్ శనివారం నిర్వహించిన ఉమెన్ హెల్త్ కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. ఈ సందర్భంగా డాక్టర్ విజయ మాట్లాడుతూ చాలామంది విద్యార్థులు వివిధ కారణాలతో సరైన పోషకాహారం తీసుకోకపోవడం వల్ల శరీరంలో రక్తం శాతం తగ్గి వివిధ రకాల వ్యాధులకు గురవుతారన్నారు. మహిళలకు సాధారణ స్థాయిలో రక్తం లేకపోతే వ్యాధులు వెంటాడుతాయని ఆమె హెచ్చరించారు. కళాశాల డైరెక్టర్ ఎం జగపతిరాజు, ప్రిన్సిపల్ కెవి మురళీకృష్ణమరాజు తదితరులు డాక్టర్ విజయను సత్కరించారు. కళాశాల ఉపాధ్యక్షుడు సాగి విఠల్‌రంగరాజు, పగిడిపాటి భువనేశ్వరి, జి శశికళ, జి శ్రీ బాల పాల్గొన్నారు.

### అవినీతి ఆరోపణలపై విచారణ

ఆకివీడు: మండలంలోని కుప్పనపూడి గ్రామ పంచాయతీలో అవినీతి జరుగుతుందని గ్రామానికి చెందిన నంద్యాల సీతారామయ్య, మెంటే లక్ష్మణరావు చేసిన ఫిర్యాదుపై విచారణ చేసినట్లు డీఎల్‌పీఓ ఏ.కొండలరావు శనివారం విలేకర్లకు తెలిపారు. గ్రామంలోని మల్లయ్య చెరువు వేలంపాట లేకుండా చేపలు పట్టుకున్న విషయంపై, అనధికారికంగా వేసిన 72 పైపులపైనా, పెదచాకిరేవు చెరువు అక్రమంగా తవ్వి, మట్టి అమ్మిన విషయంపైనా, ప్రైవేటు ఆర్వో ప్లాంట్‌కు సర్పంచ్ భర్త ముత్యాల శివన్నారాయణ అక్రమంగా విద్యుత్ వాడకం, మల్లయ్య చెరువుకు పైప్ లైన్‌నిమిత్తం సుమారు రూ.20 లక్షలు వసూలు చేసిన విషయంపై విచారణ చేయాలని వారు ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ మేరకు ఆయా ప్రాంతాలకు వెళ్లి విచారణ చేశామని, నివేదికను జిల్లా కలెక్టర్‌కు అందజేస్తానని వివరించారు.